విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం, 4 జూన్ 2025 | 8 పేజీలు



అమ్మ నేను ఎందుకు భారమయ్యాను

విశాలాంధ్ర-రాయచోటి: అమ్మ నన్ను ఎందుకు కన్నావు..? నేను ఎందుకు భారమయ్యాను..? తొమ్మిది నెలలు మోసి భూమి మీద నన్నెందుకు వదిలి వెళ్లావు..? కన్నతల్లి అలనాపాలనాలో ఊయలలో ఊగాల్సిన పసి వాడు.. అమ్మ పోషించలేక నా.. సభ్య సమాజం కోసమా.. అంటూ మానవీయ విషాదకర సంఘటన చుట్టుపక్కల ప్రజలు అయ్యో అంటూ ముఖ్యంగా మహిళలు సంఘటన చూసి పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా వంగిమళ్ళ పంచాయతి, వీరబల్లి మండలం పెద్ద హరిజనవాడ వద్ద వున్న గడ్డివాములో గోనె సంచిలో మగ శిశువును చుట్టి వదిలి పెట్టి వెళ్ళినారు. చుట్టుపక్కల వారి సమాచారంతో వీరబల్లి పోలీస్‌లు స్థానిక ఐసిడియస్ సూపర్ వైజర్ వెళ్లి సుమారు మూడు (3)రోజుల మగ శిశువును తీసుకోని శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఉన్నటువంటి శిశుగృహ నందు వుంచడం జరిగింది. తరువాత బాలల సంక్షేమ సమితి, కడప వారి ముందు బిడ్డను హాజరుపరిచి వారి ఆదేశాలు మేరకు శిశు గృహ నందు ఆశ్రయం ఇవ్వడం జరి గింది. కావున సంబంధిత తల్లిదం డ్రులు, సంబంధీకులు దిగువ వున్న బాబుని

5 లో

నా బిడ్డకు నాకు న్యాయం చేయండి

7 లో

32వేల మందితో యోగాసనాలు: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: ఈ నెల 7న తాళ్ళపాక అన్నమయ్య సన్నిధిలో అత్యంత వేడుకగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది మే 9న 617 వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీ అన్నమాచార్యుల జయంతిని పురస్కరి ంచుకొని ఆయనను స్మరిస్తూ తాళ్లపాకలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద జూన్ 7న శనివారం ఉదయం 6 గంటల నుంచి 8గంటల వరకు 617 మందితో యోగాస నాలు వేయనున్నట్లు తెలిపారు. అలాగే తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించి జగత్ ధ్విఖ్యాతి పొందిన సంకీర్తనాచార్యుడు శ్రీ అన్నమయ్య కు ఘన నివాళిగా ఆనాడు జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో 32వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు.

హామీలకు జగన్ సర్కార్ ఎగనామం పెట్టింది: మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: గతంలో జగన్ సర్కార్ తమ పాలనలో 85% హామీలను కూడా అమలు చేయకుండా ఎగనామం పెట్టడం జరిగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన జింక వెంకట నరసయ్య తన బెరైటీస్ మైల్లో జగన్ తాత రాజారెడ్డికి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైండ్ ఓనర్‌ని హత్య చేసి ఆ మైన్ ను రాజారెడ్డి కబ్జా చేశాడన్నారు. బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ యజమాని అయ్యారు.కాంగ్రెస్ ను అడ్డం పెట్టుకుని లక్షల కోట్లు దోచుకుని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసిపి పార్టీని స్థాపించాడు. శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి శివకుమార్‌కు వెన్నుపోటు పొడిచాడన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలివేటుతో నరికి చంపిన కిరాతకుణ్ణి కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడని విమర్శించారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గంటెసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడని ఆరోపించారు. మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడని మండిపడ్డారు. అన్న క్యాంటీన్లు రద్దుచేసి పేదలను కార్మికులను వెన్నుపోటు పొడిచాడు.

5 లో

ఆరోగ్య ప్రదాయిని నేరేడు పండ్లు

విశాలాంధ్ర-లింగాల: నేరేడు పండ్లను ఆరోగ్య ప్రదాయనిగా భావిస్తారు. బిపి, షుగర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు కూడా ఈ నేరేడు పండ్లను తినేందుకు ఇష్టపడతారు. సీజన్ పరంగా లభించే పండ్లను తినడం ద్వారా ఆరోగ్యం సిద్ధిస్తుంది. ఔషద గుణాల రేడు "అల్లనేరేడు" అని పిలుస్తారు. ఇవి వేసవిలో లభిస్తాయి. సమయము సందర్భము రావడంతో ప్రస్తుతం మార్కెట్లో అల్ల నేరేడు పండ్లు దర్శనమిస్తున్నాయి. సీజన్ పరంగా లభించే పండ్లలో అల్ల నేరేడు ఒకటి. బీపీ షుగర్ థైరాయిడ్ వంటి వ్యాధిగ్రస్తులు ఈ అల్లం నేరేడు పండ్లను తినొచ్చు. నల్లగా గుండ్రంగా గోలీ ఆకారంలో ఉంటాయి. ఇది చూడగానే ప్రతి ఒక్కరికి నోరూరిస్తుంది. వంకల్లో వాగుల్లో బావి దిన్నెల వద్ద వీటి సంతతి కనిపిస్తుంది. ప్రస్తుతం సాగు ద్వారా కూడా అల్లనేరేడు పెంపకం చేపడుతున్నారు. వీటి ధర కిలో 200రూపాయల చొప్పున క్రయ విక్రయాలు సాగుతున్నాయి. ఇప్పుడిప్పుడే ఇవి మార్కెట్లోకి రావడం వల్ల ధర కాస్త ఎక్కువగా ఉందని కొద్ది రోజులు పోతే మరింత తగ్గే అవకాశం ఉంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అల్లనేరేడు వల్ల ప్రయోజనాలను తెలుసుకుందాం. అల్లనేరేడు (జామున్) పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు పెంచుతాయి, మధుమేహం, గుండె జబ్బులు, జీర్ణశయాశయ సంబంధిత సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణలో సహాయపడతాయి. అల్లనేరేడు పండ్లలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మధుమేహాన్ని నియంత్రిస్తాయి

5 లో

జాగ్రత్తలు

అల్లనేరేడు పండ్లు తిన్న తర్వాత కొన్ని గంటలపాటు అధికంగా నీరు త్రాగకూడదు. అల్లనేరేడు పండ్లను ఎక్కువగా తిం టే జీర్ణశయాశయ సంబంధిత సమ స్యలు వచ్చే అవకా శం ఉంది. అల్లనేరేడు పండ్లను మధు మేహ వ్యాధిగ్రస్తులు వైద్యుడి సలహా తీసుకుని మాత్రమే తినాలి.

ప్రజా సమస్యల పరిష్కారమే వైసిపి లక్ష్యం: ఎంపీ

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సమస్యల పరిష్కారమే వైసిపి లక్ష్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పునరుద్ఘాటించారు. పులివెందుల పట్టణంలోని ఆయన స్వగృహంలో మంగళవారం ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలపై వచ్చిన వినతులను ఆయన స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఏడాది గడుస్తున్నా కూటమి ప్రభుత్వం వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరుగలేదన్నారు. కూటమి అధికారం చేపట్టిన తర్వాత సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఆయన వెల్లడించారు.

జనాభా నిర్వహణ విధానం పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జనాభా నిర్వహణ విధానం ప్రతి కుటుంబం ముఖ్యం - మీ అభిప్రాయం మార్గదర్శకం అనే పోస్టర్ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పు లను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేకమైన జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించాలనే ఆలో చన, సామాజిక నిర్మాణంలో చోటుచేసుకుం టున్న మార్పులు తగ్గుతున్నా కుటుంబ పరిమా ణం, వృద్ధుల సంఖ్య పెరుగుదల, పిల్లల జనా భా తగ్గుదల, పని వయస్సు గల ప్రజల జీవన శైలిలో మార్పులు వల్ల ప్రజల అవసరాలు, ఆశయాలు మారుతున్నాయని సూచిస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల అవసరాలకు ప్రతిస్పందించే విధంగా వ్యూహాలు, విధానాలను అభివృద్ధి చేయడం అత్యంత అవసరం, ప్రభుత్వం చేపట్టిన సమగ్ర అభివృద్ధి నమూనాలో భాగంగా, ఈ సర్వే రాష్ట్ర జనాభా సమతుల్యతపై ప్రజల అభిరుచులు, అవసరాలు, అభిప్రాయాలను తెలుసుకోవడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ సర్వే యువత తమ భవిష్యత్తును ప్రణాళికాబద్ధంగా నిర్మించుకునేందుకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, ఉద్యోగస్తులు తమ పని, కుటుంబ జీవితం మధ్య సమతుల్యత సాధించేందుకు అవసరమైన మద్దతును అందించడంలో కూడా దోహద పడుతుందన్నారు.

సీఎం సహాయ నిధి బాధితులకు వరం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గం పెనగలూరు మండలంలో 3 కుటుంబాలకు కలిపి మంజూరు అయిన 1,38,650 రూపాయల చెక్‌లను తీసుకుని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి మంగళవారం స్వయంగా భాదితుల నివాసాలకు వెళ్లి చెక్‌లను అందజేశారు. పెనగలూరు మండలం ముద్రపల్లి గ్రామానికి చెందిన నందలూరు రవీంద్రరెడ్డి కి 70,000 వేల రూపాయలు, అనంతంపల్లి గ్రామపంచాయితీలోని ఎగువపల్లి గ్రామానికి చెందిన కొరముట్ల స్వాతికి 23,350 రూపాయలు,

5 లో

నేడు మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: పట్టణంలోని కొత్త ఇందిరమ్మ కాలనీ నుంచి బుధవారం ఉదయం 9గంటలకు టీడీపీ ఆధ్వర్యంలో ద్వి చక్రవాహన ర్యాలీ ప్రారంభమౌతుందని ఆ పార్టీ రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లి గట్ల వెంకట్రమణ, మండల పార్టీ అధ్యక్షు డు మల్లికార్జునరెడ్డిలు మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 11గంటలకు జరిగే నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మార్కెటు కమిటీ చైర్మన్‌గా కోసూరి చంద్రమౌళి, వైస్ చైర్మ న్‌గా నౌషాట్లతో పాటు బోర్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరి స్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పీలే రు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డితో పాటు ప్రముఖ నాయకులు పాల్గొంటారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

వెన్నుపోటు నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో బుధవా రం వైసిపి ఆధ్వర్యంలో తలపె ట్టిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మార్కెట్‌యార్డు కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైన నేపథ్యంలో వైసిపి అధినేత జగన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. బుధవారం 9గంటలకు "వెన్నుపోటు దినం" సందర్భంగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డిఆధ్వర్యంలో స్థానిక పాత ఎం. ఎల్. ఏ ఆఫీస్ నుంచి మెయిన్ రోడ్ మీదుగా ఆర్డీవో కార్యాల యం వరకు బారీ ర్యాలీ కార్యక్రమం ఉం టుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతి ధిలుగా అవినాష్‌రెడ్డితో పాటు వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి సతీష్‌రెడ్డి, వైఎ ీపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మద న్‌మోహన్‌రెడ్డిలు హాజరవు తారన్నారు. కా ర్యక్రమం అనంతరం స్థానిక పాల్‌రెడ్డి పంక్షన్ హాలులో భోజన వసతి ఏర్పాటు చేశారన్నారు. కార్య క్రమానికి విశేష సంఖ్యలో వైసిపి నాయ కులు, కార్యకర్తలు తండోపతం డాలుగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విందులో పాల్గొన్న సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం, సంబేపల్లె మండలం, ఎగువరాచపల్లె, గున్నికుంట్ల గ్రామంలో వెలసిన నాగారపమ్మ తల్లి జాతర సందర్భంగా విందు కార్యక్రమానికి కొండూరు మురళి మోహన్ రాజు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుకి ఆత్మీయ స్వాగతం పలికినారు. తదుపరి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతిపక్షంతోనే

విభజన హామీల అమలు సాధ్యం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం హామీలు గత 11సంవత్సరాలుగా 10శాతం మాత్రమే అమలయ్యాయని, నిర్మాణాత్మకమైన ప్రజా ప్రతిపక్షం ద్వారానే కేంద్రం మెడలు వంచి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టాన్ని నూరు శాతం అమలు చేసుకోగలమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు డాఎం ఎన్. తులసీ రెడ్డి పేర్కొన్నారు. జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీన ఉదయం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో అమలు కాని విభజన హామీలు - యువత వలసలు - అప్పుల ఊబిలో ఆంధ్రప్రదేశ్ అనే అంశాలపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం కార్యదర్శి అవధానుల హరి అధ్యక్షత వహించారు. డాఎం ఎన్. తులసీ రెడ్డి ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వకుండా ,వెనుకబడిన 7 జిల్లాలకు బుందేల్ ఖడ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ అందించకుండా, జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 94 ప్రకారం కొత్త రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం కేవలం 1500 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9.10 లో గుర్తించిన 197 సంస్థలను ఉమ్మడి ఆస్తులుగా భావించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు 52 : 48 పద్ధతిలో పంచుకోవాలి కానీ ఆ విధంగా జరగలేదన్నారు. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సహకారంతో కడపలో భారీ ఉక్కు కర్మాగారం నిర్మించ వలసి ఉండగా నేటికీ అడుగులు పడలేదన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం 5 కోట్ల ఆంధ్రులకు అన్యాయం చేసిందని, విభజన హామీలు అమలులో కేంద్రంపై వైయస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం, జనసేన పార్టీలు ఎలాంటి ఒత్తిడి చేయకపోగా, పూర్తిగా అన్ని సందర్భాలలో బిజెపి ప్రభుత్వాన్ని బలపరచడం దారుణమన్నారు. విశాఖలో కొత్త రైల్వే జోన్, విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్ లకు ఆమోదం రాలేదని, జాతీయ విద్యా సంస్థలను ప్రారంభించినా తగిన నిధులు, మౌళిక వసతులు కల్పించలేదన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ నిర్మాణాత్మక ప్రతిపక్షం ఏర్పడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. కార్పొరేట్ రాజకీయాలకు భిన్నంగా ప్రజల మేలు కోరే రాజకీయలు రావాలన్నారు. ఈ ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి పది లక్షల కోట్లకు పైగా అప్పులు ఉండగా గత సంవత్సర కాలంలోనే లక్ష యాభై ఆరు వేల కోట్ల రూపాయలు అదనంగా అప్పులు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ను అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నేడు పోలవరం - బనకచర్ల భారీ నీటిపారుదల ప్రాజెక్టును 82 వేల కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టడం అర్థరహితమన్నారు. జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం కార్యదర్శి అవధానుల హరి ప్రసంగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు ఐక్యమై నిర్దిష్ట ప్రణాళికతో ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం హామీల అమలుకు కృషి చేయాలన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు షేక్ మస్తాన్ వలి, ప్రొఫెసర్ డి. ఏ. ఆర్. సుబ్రమణ్యం, ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాలరావు, ప్రొఫెసర్ విజయ్ కుమార్, డాఎకొల్లా రాజమోహన్, జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం అధ్యక్షులు మేడా శ్రీనివాస్, డాఎటి. సేవ కుమార్, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, ప్రోగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు మల్లికార్జునరావు తదితరులు ప్రసంగించారు.

మలేరియా నివారణ మాసోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-వేంపల్లి: మండలంలోని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలో మలేరియా నివారణ మాసోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డాక్టర్ పృధ్వీకుమార్ రెడ్డి మాట్లాడుతూ మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడదోమ కుట్టడం ద్వారా వస్తుందన్నారు. ఈ దోమ మంచినీటిలోను, నిలువ వుండే నీటి లోనూ పెరిగి మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తుందని తెలిపారు. ఈ దోమ రాత్రి పూట కుడుతుందన్నారు. వ్యాధి లక్షణాలు, మలేరియా నివారణ చర్యలు, నీరు నిల్వ ఉంచిన తోట్లు, కుళాయి వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. శరీరాన్ని పూర్తిగా కప్పి వుంచే దుస్తులు ధరించాలి. వారానికి ఒకసారి శుక్రవారం డ్రై డే నీటి తొట్లులు, ఇతర పాత్రలు, శుభ్రంగా కడిగి తుడిచి మరలా నీరు నింపుకోవాలి దోమ తెరలు తప్పని సరిగా వాడాలి. సాయంత్రం 5 నుండి 6గంటల సమయంలో తలుపులు కిటికీలు మూసి వేయాలన్నారు. ఇంటిలోపల పనికి రాని చత్తను ఉంచరాదు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఈ కార్యక్రమములో వైద్యులు నిహారిక, శాంతి, సీహెచ్‌ఓ వెంకట రత్నం హెల్త్ ఏడ్యుకేటర్ షఫీ ఉన్నీసా, ఎంపీహెచ్‌ఓ ఫకృద్దిన్ సూపర్వైజర్లు వెంకట లక్ష్మీ అరుణ దేవి, అంకయ్య, వైద్యసిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

యోగా చేద్దాం.. ఆరోగ్యంగా ఉందాం

విశాలాంధ్ర-గాలివీడు: యోగాంధ్ర ప్రదేశ్‌లో భాగంగా ప్రజలను యోగా వైపు నడిపించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇంటింటికి ఉద్యోగులను పంపించి యోగా చేద్దాం.. ఆరోగ్యంగా ఉందాం అంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. యోగా సాధనపై ఆసక్తి ఉన్న వారి వివరాలను రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు శిక్షకులతో వారికి యోగాసనాలు,ధ్యానం నేర్పిస్తున్నారు. మండల వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. పేర్లు నమోదు చేసుకున్న వారిలో యువత, మహిళలు, చిన్నారులు, పెద్దలు స్థానికంగా ఏర్పాటు చేసిన శిబిరాల్లో ఆసనాలు నేర్చుకుంటున్నారు. ఇందులో భాగంగా మంగళవారం గోరాన్ చెరువు గ్రామ సచివాలయం వద్ద జరిగిన యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో యోగాతోనే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ జవహర్ బాబు తెలిపారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఉదయం 7 నుంచి 8.15గంటల వరకు యోగాసనాలు చేశారు.అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ జిల్లా స్థాయి యోగా గురువులు మండల స్థాయిలో శిక్షణ ఇస్తున్నారన్నారు.మండల స్థాయిలో శిక్షణ తీసుకున్న వారు గ్రామ స్థాయిలో నేర్పడం జరుగుతోందని అన్నారు.ఈ కార్యక్రమాల్లో సచివాలయం సిబ్బంది తోపాటు స్థానిక యువత, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు

విడుదల చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-కడప రూరల్: జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యాల్లో (కేజీబీ వీ) 2024 నవంబర్ 1 ఔట్సోర్సింగ్ పద్ధతిలో 47మంది జాయిన్ అయి విధులు నిర్వర్తిస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి 7 నెలలుగా వేతనాలు నిధు లు ఉన్న సర్వశిక్ష్యా అభియాన్ అధికా రుల నిర్లక్ష్యం మూలంగానే అందడం లేదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి ఆరోపించారు. మంగ ళవారం స్థానిక హెచ్చి మిన్ భవన్ యందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగసుబ్బారెడ్డి మాట్లా డుతూ సిబ్బందితో పని చేయించు కుని

జీతాలు అందించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుటుంబ పోషణకు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందనీ ఉద్యోగం వచ్చి నందుకు సంతోషపడాలో, వేతనాలు అందడంలేదని బాధపడాలో అర్థం కాని అయోమయంలో కేజీబీవీలు ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ సర్వ శిక్ష అభియాన్ అధికారులకు వేతనాలకు సంబంధిం చిన ఫైలుపై జిల్లా ఇన్చార్జి మినిస్టర్ తో సంతకాలు చేయించండి అని నిర్లక్ష్యం చేయిద్దని చెప్పినా సర్వ శిక్ష అభియాన్ అధికారుల తీరు మార లేదని అన్నారు. సిబ్బందికి నిధులు ఉన్న వేతనాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ కూటమి ప్రభుత్వానికి సర్వ శిక్ష అభియాన్ అధికారులు చెడ్డ పేరు తీసుకొస్తున్నారని తెలిపారు. సిబ్బంది ఆందోళన చేయకముందే పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విలే కరుల సమావేశంలో ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బాదుల్లా నగర అధ్యక్ష కార్యదర్శులు సుబ్బరాయుడు ఉద్దే మద్దిలేటి నాయకులు సునీల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

జిల్లా సమగ్ర సమాచారంతో "గ్రామదర్శిని" :కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా సమగ్ర సమాచారాన్ని మరింత సులభతరంగా తెలుసుకునేందుకు "గ్రామదర్శిని" అనే ప్రత్యేక యాప్ ను రూపొందించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. జిల్లాకు సంబంధించి సమగ్రమైన సమాచారాన్ని ప్రజలు సులభంగా తెలుసుకునే అంశంపై అమరావతి నుండి వచ్చిన యాప్ డెవలపర్స్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జూమ్ ద్వారా జేసీ అదితిసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యొక్క సమాచారాన్ని, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విశ్వ వ్యాప్తం చేసే దిశగా.. ఒకే చోట జిల్లాకు సంబంధించిన అన్ని రకాల సమాచారాన్ని.. ప్రజలు సమగ్రంగా, సులువుగా తెలుసుకునేందుకు "గ్రామదర్శిని" అనే యాప్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామ స్థాయి నుండి మండల, డివిజన్, జిల్లా స్థాయి వరకు ఈ యాప్ ద్వారా అన్ని శాఖలకు సంబంధించిన సమాచారాన్ని సులువుగా తెలుసుకోవచ్చన్నారు. గ్రామ దర్శిని (గ్రామ మానిటరింగ్ సిస్టమ్) యాప్ ద్వారా.. గ్రామాల్లో డోర్ టూ డోర్ చెత్త కలెక్షన్, ఎస్టబ్లిష్మెంట్, ల్యాండ్ సర్వే, విలేజ్ మ్యాపు, ఆడంగల్, దీపం గ్యాస్ సరఫరా, గ్రామీణ నీటి సరఫరా, పౌరసరఫరాల వివరాలు, వివిధ పౌర సేవలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. ఈ గ్రామదర్శిని తోపాటు.. పోస్టల్ మానిటరింగ్ సిస్టం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, వెండర్ కనెక్ట్ వంటి యాప్ లను ఎన్.ఐ.సి. సెంటర్ సహకారంతో.. జిల్లా వెబ్ సైట్ నందు, ప్లే స్టోర్ నందు కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. కాగా.. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంకు సంబంధించి రూపొందించిన యాప్ నిర్వహణ, పర్యవేక్షణ సంబంధించిన అంశంపై.. పిపిటి ద్వారా డెవలపర్స్ జిల్లా కలెక్టర్ కు వివరించగా యాప్ డిజైన్, ఫీచర్స్, పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా జిల్లా కేంద్రం కడపలో.. పలు పాఠశాలలు, హాస్టళ్లలో ఇప్పటికే సిద్ధం చేసిన సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) ద్వారా రానున్న విద్య సంవత్సరం నుండి యాప్ ద్వారా నిర్వహణ, పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ హజరతయ్య, డీఈవో శంశుద్దీన్, ఆగ్రోస్ డిఎం, ఎడిపి జిల్లా పర్యవేక్షకులు జోయల్ విజయ్ కుమార్, ఎస్ఎస్ఏ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వర్కు ఇన్‌స్పెక్టర్ మస్తాన్ సేవలు మరవలేము

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ కేంద్రంలోని పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో వర్కు ఇన్స్పెక్టర్ గా పనిచేసిన మస్తాన్ సేవలు మరవలేము అని పంచాయితీరాజ్ ఎస్ఇ శ్రీనివాసులురెడ్డి, క్వాలిటీ కంట్రోల్ జోన్ అధికారి కెజీఎస్ జయచంద్రారెడ్డి,ఇఇ రామచంద్ర నాయక్, డిఇఇ తిప్పన బాలనరసింహులు తదితరులు కొనియాడారు. మంగళవారం ఉదయం శ్రీలక్ష్మినరసింహ కళ్యాణ్ మండపంలో జరిగిన మస్తాన్ పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కు ఇన్స్పెక్టర్ గా పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, పంచాయితీరాజ్ ఎఇ లు,జెఇ లు సాయి, ఆంజనేయప్రసాద్, ఫణీంద్ర,వెంకటకృష్ణ, జగదీష్, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, సర్పంచులు కారుమంచి సంయుక్త, శ్రీరాం వినోద్, దార్ల చంద్రశేఖర్,దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, కోటగుండ్ల గోపి,నాయని హరికృష్ణారెడ్డి, పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్ వెంకటేష్, ఎంపిటిసి లు బందారు మల్లికార్జున, పందేటి జనార్దన్ రాజు, అధికారులు,రాజకీయ నాయకులు,అటెండర్లు ఇమ్రోజ్, ఖాలేషా, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని మస్తాన్ కు బహుమతులు ప్రదానం చేసి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.

బక్రీద్ సందర్భంగా అందరూ సామరస్యంగా మెలగాలి

విశాలాంధ్ర - మైదుకూరు :మైదుకూరు పట్టణం లోని శాంతి కమిటీ వారితో మీటింగ్ ఏర్పాటు చేసి బక్రీద్ సందర్భంగా అందరూ సామరస్యంగా మెలగాలని ఒకరినొకరు గౌరవించుకోవాలని ఎలాంటి ఘర్షణలకు పాల్పడకూడదని, ఏమైనా సమస్యలు ఉంటే పోలీసులకు తెలపాలని మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె. రమణ రెడ్డి తెలియజేయడం అయినది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ చిరంజీవి, సుబ్బారావు పాల్గొన్నారు.

7వ డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా సూర్య నారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర -అట్లూరు : బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మంచూరు. సూర్యనారాయణరెడ్డి 7.వ తేదీ శనివారం కడప నగరంలోని రాయచోటి రోడ్డు నందు గల మాధవి కన్వెన్షన్ సెంటర్ హాల్ నందు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడిన విషయం పాఠకులకు విదితమే .ఉమ్మడి కడప. అన్నమయ్య. జిల్లాలోని రైతాంగానికి ప్రభుత్వ సేవలు అందించనున్నారు. టిడిపి ఆవిర్భావం నుండి రాజకీయాలలో మంచూరు సూర్యనారాయణ రెడ్డి దూసుకెళ్లినందునే సుముచిత స్థానం లభించింది .బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే విజయమ్మ. తో కలిసి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి రాజకీయాలు చేస్తున్నారు. టిడిపి కి తన స్వంత అట్లూరు మండలం లోను మరియు బద్వేల్ పట్టణంలోని కొన్ని వార్డులలో వెన్నుముకగా నిలిచి పార్టీ కష్టనష్టాల్లో ప్రతిపక్షంలో ఎన్నో పోరాటాలు చేశారు. అదేవిధంగా అధికార పక్షంలో ఉన్నప్పుడు అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ఆర్థికంగా కూడా ప్రజలకు స్వయంగా సేవలు అందిస్తూ వస్తున్నారు. గత 30 ఏళ్లుగా పార్టీకి సేవలు అందిస్తునారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన డీసీసీ బ్యాంక్ చైర్మన్ పదవిని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ. సమన్వయకర్త రితేష్ రెడ్డి. లకు అత్యంత సన్నిహితులు కావడం విశేషం. 7వ తేదీ శనివారం డీసీసీ బ్యాంక్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం ను వీక్షించేందుకు ఉమ్మడి కడప జిల్లాతో పాటు. సమీప రాష్ట్రాల్లో ఉన్న ఆయన సన్నిహితులు. రాబోతున్నట్టు సమాచారం.ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి. మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన విజయమ్మరితేష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ పదవికి వన్నె తెచ్చే విధంగా నడుచుకుంటానని అన్నారు. తాను రాజకీయాల్లో వచ్చినప్పటి నుండి తనకు అన్ని వేల సహకరిస్తూ వచ్చిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, వారి తనయుడు యువ నాయకుడు నియోజవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి లకు రుణపడి ఉంటానని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర-రామాపురం : కర్నూలు- చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం దర్గా రోడ్డు వద్ద బస్సు దిగుతూ ఉండగా బస్సు కింద పడి రెండు తొడల మధ్యలో వెనుక ఉన్న టైర్లు ఎక్కడముతో ఖమ్మం పాటి కుమారి (32) అనే మహిళా మృతి చెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి .గాలివీడు మండలం కమలా మరి గ్రామం కి చెందిన కంభంపాటి కుమారి మంగళవారం తమ తల్లిగారిల్లు ఇంటికి రామాపురం మండలం నీలకంఠరావుపేట పంచాయతీ గాండ్లపల్లి కు రాయచోటి నుంచి బస్సులో వస్తుండగా దర్గా రోడ్డు బస్ స్టాప్ వద్దకు రాగానే బస్సు దిగుతూ ఉండగా బస్సు ఒకసారి కదలడంతో ఆమె కిందపడి రెండు కాళ్ళు తొడలు మధ్యలో వెనుక ఉన్న రెండు టైర్లు ఎక్కాయి. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని చికిత్స కోసం ఆమెను 108 వాహనం ద్వారా కడప రిమ్స్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూమృతి చెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.ఈమెను గాలివీడు మండలం కమలామర్రి గ్రామంలో 2010లో రెడ్డప్పతోవివాహమరిది. ఈ ఇంకా ఈమెకు ఇంతవరకు పిల్లలు లేరని కుటుంబ సభ్యులు తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విఆర్ఎలకు ప్రమోషన్లు కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

విశాలాంధ్ర -అట్లూరు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రెవెన్యూ శాఖలో పని చేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లకు ఆఫీస్ సబార్డినేట్ అటెండర్ల పోస్టులు నందు విఆర్ఎ లకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ :1542 జారీ చేయటం పట్ల వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య. ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు. అన్ని ఆర్.డి.వో. కార్యాలయాలు. అన్ని తాహశీల్దార్ కార్యాలయాలు. నందు ఖాళీగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్ అటెండర్ పోస్టులనందు గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లకు పదోన్నతులు కల్పించి నియమించాలని వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వులు యొక్క సారాంశమును మీడియాకు వారు ఈ సందర్భంగా వివరించారు. దశాబ్దాల కాలంగా విద్యా అర్హతలు. డిపార్ట్ మెంట్ లో సీనియారిటీ. కలిగి కళ్ళల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్న వీఆర్ఏలకు ఇది ఊరట కలిగించే అంశమని వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మిగిలి ఉన్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సొంత రక్తానికే వెన్నుపోటు పొడిచిన జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : ఈ రాష్ట్రంలో వెన్నుపోట్ల చరిత్రను, పరంపరను చూసుకుంటే ఆ మొదటి పాఠశాల మీ ఇంట్లోనే ఉన్నదని మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి లు అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మీ తాత నుంచి మీ తండ్రి, మీ కుటుంబం, మీ రాజకీయ జీవితం అంతా వెన్నుపోట్ల సాక్షిగా నిలుస్తుంది.మంగంపేట మైన్స్ హత్యల నుంచి,పీవీ నరసింహారావు మీద చెప్పులు విసిరిన దాకా, మీ చెల్లిని ఆస్తుల కోసం వదిలేసిన విధానం, వివేకానంద రెడ్డి హత్య దాకా ఇవి వెన్నుపోటులు కావు మీ కుటుంబ రాజకీయ విధానం. ఇప్పుడు మా ప్రభుత్వం ఒకే ఏడాదిలోనే 70% హామీలు అమలు చేస్తూ, పెన్షన్లు, రోడ్లు, బీసీ కార్పొరేషన్లు, మత్స్యకారుల సేవా పథకాలు, సామాజిక న్యాయానికి గౌరవంగా నిలుస్తున్న ఈ కూటమి ప్రభుత్వం మీద మీరు "వెన్నుపోటు" అనడం హాస్యాస్పదం.ఓటుతో అధికారం పొందిన కూటమి ప్రభుత్వం,చెత్త పన్ను రద్దు చేసి, రైతులకు బకాయిలు చెల్లించి, ప్రతి వృద్ధుడికి ఉదయం 7 గంటలకే పెన్షన్ నేరుగా చేతిలోకి అందిస్తోంది. కార్యక్రమంలో జాఫర్ అలీ ఖాన్,సంజీవరెడ్డి, జయరాంరెడ్డి, అంజాద్ ఖాన్ ,సాహిర్, రామాంజనేయులు, అశోక్ ,రమణ, సాంబశివరెడ్డిలు పాల్గొన్నారు.

ఎయిడ్స్, టిబి మహమ్మారిని సమూలంగా నిర్మూలిద్దాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో మంగళ వారం సాయంత్రం చిట్వేల్ రోడ్డులోని గవర్నమెంట్ సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రం పక్కన ధర్మాపురం నందు కళాజాత బృందం ప్రదర్శించిన వీధి నాటకం ద్వారా స్థానికులలో చైతన్యం తీసుకువచ్చారు. ఎయిడ్స్, ఎస్ టిఐ, టిబి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరం అని వీధినాటకం ద్వారా స్థానికులలో అవగాహన తెచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్లు బ్రహ్మకుమారి, సాయి, ఐసిటిసి కౌన్సిలర్ సాధక్ మస్తాన్, ల్యాబ్ టెక్నీషియన్ చైతన్యకుమార్, ఎల్ డబ్ల్యూఎస్ రామసుబ్బారెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ డి వెంకటేష్, ఓఆర్ డబ్ల్యూ రమాదేవి, పిఇడబ్ల్యు పి లక్ష్మి,ఎన్ వాసు, టిబి సూపర్ వైజర్ ఆసియాబేగం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఆరవపల్లెలో వెలసిన శ్రీ కోదండ రామాలయ పునర్నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి ఐదు లక్షల రూపాయలు వితరణగా అందజేశారు. ఆయనను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నాగిరెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా ఆయనను సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గంప సుధాకర్, నడివీధి సుధాకర్, శ్రీధర్ గౌడ్, మహేష్, ఆకుల చలపతి, దుర్గారెడ్డి, అనుదీప్ జయసింహ, కరీముల్లా ఖాన్, సోమిశెట్టి ప్రభాకర్, పల్లె మాధవి, పెనుబాల నాగసుబ్బయ్య, స్వామి ఎలుమలై, గుణ యాదవ్, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, విజయుడు, కాకి చంద్ర, బాసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గుండు గోపాల్ రెడ్డి, నవాబ్, తదితరులు పాల్గొన్నారు.

శివకుమార్‌కు మండల టిడిపి అధ్యక్షులు పరామర్శ

విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లి మండల కేంద్రంలో నివాసమున్న డ్రైవర్ ఊటుకూరు సుబ్బయ్య కుమారుడు శివ మంగళవారం సాయంత్రం స్కూటర్ ప్రమాదంలో గాయపడ్డారు. రాయచోటిలో పనులు ముగించుకుని స్కూటర్ పై వీరబల్లెకు వెళుతుండగా మార్గమధ్యంలో ఇందుకూరు పల్లె సమీపంలో కట్టెల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ తగలడంతో స్కూటర్ అదుపుతప్పి పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఎడమ కాలు విరిగింది. రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు ప్రథమ చికిత్స చేసి ఆపరేషన్ నిమిత్తం కడపకు రెఫర్ చేశారు. మండల టిడిపి అధ్యక్షులు ఎం.భానుగోపాల్ రాజు పరామర్శించి వైద్యానికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. ఆయనతోపాటు టిడిపి నాయకులు ధర్మారెడ్డి, మల్లికార్జున యాదవ్, రామ్మోహన్ ఉన్నారు.

జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో రాణించిన గిరి పుత్రుడు

విశాలాంధ్ర-సుండుపల్లి: మండలం వాయు బుడ్డు బిడికి చెందిన బుక్కె అమ్మనాయక్, శివకుమారి దంపతుల రెండవ కుమారుడు జయేష్ నాయక్ జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ఎస్టీ కేటగిరీలో 72వ ర్యాంకు, జనరల్ కేటగిరీలో పదివేల ర్యాంకు సాధించడం జరిగింది. ఇంతవరకు మండలంలోనే ఎవరు సాధించని ర్యాంకు జయేష్ నాయక్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జయేష్ నాయక్ మాట్లాడుతూ ఈ విజయం పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నానని, ఈ ర్యాంకు సాధించడంలో నా పట్టుదలతో పాటు మా అమ్మ నాన్నల ప్రోత్సాహం చాలా ఉందని, తరగతిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా విని పట్టుదలతో చదివి ఈ ర్యాంకు సాధించడం జరిగిందని తెలిపారు అలాగే భవిష్యత్తులో సివిల్స్ లో మంచి ర్యాంకు సాధించి ప్రజలకు సేవ చేయాలని ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

సింహాద్రిపురం విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండలానికి చెందిన నాగిరెడ్డి లిఖిత్‌రెడ్డి జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో ప్రతిభ చూపి శహబాష్ అనిపించుకున్నారు. అఖిల భారత స్థాయిలో 512వ ర్యాంక్ సాధించారు. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్ర ఎంసెట్ పరీక్షల్లో 36వ ర్యాంకు, జేఈఈ మెయిన్స్ లో 99.91 శాతం పర్సెంటైల్ సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. సింహాద్రిపురానికి చెందిన వెన్నపూస లక్ష్మిదేవి, ఆదినారాయణరెడ్డిల మనవడు లిఖిత్‌రెడ్డి దేశ స్థాయిలో అఖిల భారత ర్యాంక్ సాధించడం ఎంతో గర్వకారణం. విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలు సాధించి కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తీసుకు రావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తంచేశారు. తల్లిదండ్రులు నాగిరెడ్డి నవీన సుధా కర్ రెడ్డి దంపతుల ప్రోత్సాహంతో లిఖిత్‌రెడ్డి ఈ ప్రతిభ సాధించారు. విద్యారంగంలో లిఖిత్ రెడ్డి విజయం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఉపాధి హామీ కూలీలకు వెంటనే డబ్బులు చెల్లించాలి: సిపిఐ

విశాలాంధ్ర-కలసపాడు: ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో పని చేసిన కూలీలకు వెంటనే డబ్బులు చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి గుడిమె సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళ వారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో గత కొన్ని నెలలుగా ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా ఉపాధి హామీ చట్టం ప్రకారం చేసిన పనికి కూలీలకు సరైన కూలీ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు ఉపాధి కూలీలపట్ల వివక్ష చూపుతున్నారని ఆయన విమర్శించారు. మండలములో ఎక్కువగా కూలీలు ఉపాధి పనులపై ఆధారపడి జీవిస్తున్నారని కానీ పని చేసిన తర్వాత చేసిన పనికి డబ్బులు చెల్లించకపోవడంతో ఉపాధి హామీ కూలీలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. కనుక ఇప్పటి కైన అధికారులు స్పందించి డబ్బులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

వెన్ను పోటుకు కేరాఫ్ అడ్రస్ జగన్‌రెడ్డి

- ఆస్తి కోసం తల్లికి చెల్లికి వెన్నుపోటు
- యువత మెగా డీఎస్సీ అంటూ వెన్నుపోటు
- మహిళలకు మద్యం లేకుండా చేస్తానని వెన్నుపోటు
- రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర-రాజంపేట: వెన్నుపోటు కు కేరాఫ్ అడ్రస్ పేటెంట్ రైట్ ఉన్న ఒకే ఒక వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని రాజంపేట టిడిపి నియోజక వర్గ,పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్నుపోటు అంటే జగన్ రెడ్డికి అన్ని హక్కులు ఉన్నాయని,ఎందుకంటే ఆస్తి కోసం తల్లి, చెల్లి నీ కోర్టు కు ఈడ్చి వెన్నుపోటు పొడవడం,సొంత బిడ్డల చూసుకున్న బాబాయ్ కి గొడ్డలి పోటు తో వెన్నుపోటు పొడవడం,తన స్వార్థం కోసం తనను నమ్ముకున్న వాళ్ళని,అధికారులను జైలు కు పంపేలా అవినీతి తో వెన్నుపోటు పొడవడం,అధికారం కోసం నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అంటూ నిరుద్యోగులకు వెన్నుపోటు పొడవడం,మధ్య నిషేధం అంటూ మహిళలకు వెన్ను పోటు పొడిచి మద్యం ద్వారా వేల కోట్లు అవినీతి చెయ్యడం, నమ్మి ఓట్లు వేసిన రాష్ట్ర ప్రజలకు రాజంపేట ప్రజల కు వెన్నుపోటు పొడిచి అన్నమయ్య డ్యాం ను నిర్మించకుండా కాలయాపన చేయడం,ఇలా ఒకటి ఏమిటి నమ్ముకున్న నాయకులను, కుటుంబ సభ్యులను,అధికారులను అందరిని వెన్ను పోటు పొడిచి ఐదేళ్లు అధికారం అనుభవించి వెన్నుపోటు ను గుర్తించిన ప్రజల చేతుల్లో ఘోర పలితాలు రుచి చూసి ,నేడు ప్రజా పాలనను ఎదుర్కోలేక వెన్నుపోటు అంటూ వెన్ను పోటు బ్రాండ్ అంబాసిడర్ డ్రామా చెయ్యడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,తెలుగుదేశం పార్టీ నాయకులు గీతాంజలి రమణ, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, కోటయ్య నాయుడు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో ఘనంగా యోగాంధ్ర

విశాలాంధ్ర-మదనపల్లె: ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు స్థానిక పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మదనపల్లె ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా యోగా ట్రైనర్ చంద్రశేఖర్ హాజరై విద్యార్థులకు, అధ్యాపకులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఆయన మాట్లాడుతూ యోగాను ప్రతిరోజు సాధన చేయడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలియజేశారు. యోగా మన జీవన విధానంలో భాగమైతే అనేక రకాలు వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చని సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో విజయం సాధించాలంటే మానసిక స్థైర్యం చాలా అవసరం అని అలాంటి స్థితిని యోగా సాధన ద్వారానే పొందవచ్చని వారు తెలియజేశారు. విద్యార్థులు తమ చదువులు ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగాను నిత్యజీవితంలో ఒక భాగంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అరుణ్ కుమార్ రెడ్డి, కాలేజ్ డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్యానికి ప్రభుత్వ అండ

విశాలాంధ్ర-వాల్మీకిపురం: రాష్ట్రంలో నిరుపేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ సర్పంచి రాజేంద్రరెడ్డి, పీలేరు మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్బాషాలతో కలిసి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన నగదు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు వివిధ రుగ్మతలతో బాధపడుతూ ప్రభుత్వం సాయం కోరిన లబ్ధిదారులకు రూ. 2.86లక్షలు విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎళ్లవేళలా ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, నిరుపేద రోగుల ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు ప్రభుత్వం అన్నివిధాల కృషి చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాయకులు బొక్కసం ఆనంద, సయ్యద్‌బాషా, కువైటు బాబు, డిష్ బ్రదర్స్, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే జేఎల్ఎంకు ప్రమాదం

- ఈఈ విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- ఈఈ కార్యాలయం వద్ద జేఎల్ఎంలు నిరసన

విశాలాంధ్ర-మదనపల్లె: విద్యుత్ అధి కారుల నిర్లక్ష్యం కారణంగానే జేఎల్ ఎం బాలకృష్ణకు విద్యుత్ ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడ్డాడని జేఎల్ ఎంలు ఆరోపించారు. జరిగిన ప్రమా దంపై ఈఈ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం పీటీయం మండలంలో జేఎల్ఎం బాలకృష్ణకు జరిగిన విద్యుత్ ప్రమాదంపై మంగళవారం జేఎల్ఎంలు, ఏఐటీయూసీ నాయకులు మదనపల్లి ఈఈ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ తీవ్రంగా గాయపడి బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జేఎల్ఎం బాలకృష్ణను ఆదుకోవాలని ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ జేఎల్ఎం లు 33కేవీ, 11కేవీ లైన్ విద్యుత్ పోల్స్ ఎక్కకూడదు అన్ని నిబంధనలు ఉన్నా నిబంధనలు తుంగలో తొక్కి పోల్స్ ఎక్కే అనుభవం లేని జేఎల్ఎంలను బలవంతంగా పోల్స్ ఎక్కించి విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే జేఎల్ఎంలు విద్యుత్ ప్రమాదాలకు గురై తీవ్రంగా నష్టపోతున్నారని జేఎల్ఎంలను పోల్స్ ఎక్కించిన లైన్ ఇన్స్పెక్టర్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జేఎల్ఎం బాలకృష్ణకు మెరుగైన వైద్యం అందించి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్-5 ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్ఈ కార్యాలయం ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్-5 జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ముక్తియార్, కరుణాకర్, వినోద్‌కుమార్, రాంమోహన నాయక్, ప్రవీణ్‌నాయక్, దావిన్ పాల్గొన్నారు.

లెప్రసీ అలవెన్స్, హామీలకు జీవోలు ఇవ్వాలి

- గుంటి వేణుగోపాల్ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్: పెండింగ్‌లో ఉన్న లెప్రసీ అలవెన్సులు తక్షణం చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వాటికి జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి పిలుపుమేరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది. మంగళవారం స్థానిక మోచంపేట అర్బన్ హెల్త్ సెంటర్, డాక్టర్ బి శాంతమ్మ ఆధ్వర్యంలో, అక్కయ్యపల్లి సెంటర్ నందు నగర అధ్యక్షురాలు ఎఎల్ నరసమ్మ ఆధ్వర్యంలో, ఎన్జీవో కాలనీ లో కుమారి ఆధ్వర్యంలో నగరంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వినతిపత్రం ఇచ్చి అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న లెప్రసీ అలవెన్సులు ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ వాటిని ఆశా కార్యకర్తలకు ఇవ్వకుండా తిరిగి ప్రభుత్వానికి వాపసు చేశామని అధికారులు తెలియజేయడం జరిగిందని తక్షణం వాటిని తెప్పించిఆశాలకు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 62 సంవత్సరములకు రిటైర్మెంట్ వయసు పెంపు, గ్రాడ్యుటి లక్షల 50 వేల రూపాయలు, మెటర్నిటీ సెలవులు వాటికి మూడు నెలలు అయినా ఇంతవరకు జీవోలు జారీ చేయ లేదని జీవోలను జారీ చేయాలని డిమాండ్ చేశారు. జీవోలు జారీ అయ్యేంతవరకు ఆశా కార్యకర్తలను రిటైర్మెంట్ చేయకూడదని డిమాండ్ రిటైర్మెంట్ చేసిన ఎడల ప్రకటించిన తేదీ నుండి జీవో ఇచ్చిన తర్వాత వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నగర సుజాత, రాజేశ్వరి, వెంకటసుబ్బమ్మ, లక్ష్మీ సృజన, వెంకటలక్ష్మి, రాజమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు కౌమార దశనుండే అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-రామాపురం: నాయకత్వ లక్షణాలను కౌమార దశ నుండే అలవర్చుకోవాలని లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి పద్మావతి పేర్కొన్నారు మండలంలోని నల్లగుట్టపల్లి కసిరెడ్డిగారిపల్లి సచివాలయంలో మంగళవారం కిషోర్ వికాసం కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడుతూ మనిషి జీవితంలో కౌమార దశ చాలా ముఖ్యమైనదని అన్నారు ఆ వయసులో ఎలాంటి అలవాట్లు నిర్ణయాలు తీసుకుంటారో జీవితంలో అలా సాగిపోతుందన్నారు అందుకే కౌమారదశలో మంచి నడవడికతో లక్ష్యాలను నిర్ణయించుకుని ముందుకు సాగాలన్నారు చదువుతో పాటుగా సమాజంలో ఎలా మెలగాలి కుటుంబాన్ని ముందు తీసుకోవాలంటే ఎలాంటి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి నేడు పర్యావరణం ఎలా దెబ్బతిని పోతుంది పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలి అనే అంశాలను వివరించారు. అంగన్వాడి కేంద్రాల వద్ద మొక్కలునాటి ఆ మొక్కలకు పిల్లల పేర్లు లేదా తల్లిదండ్రుల పేర్లు పెట్టి వాటికి నీరు పోసి బాగా రక్షణ కల్పించి చెట్లు అయ్యేలా పెంచాలన్నారు శరీరానికి కావాల్సిన వ్యాయామాలలో యోగ ఒకటని ప్రతి పిల్లవానికి యోగ చేసే విధానం నేర్పించాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు హుస్సేనమ్మ పద్మజారాణి సుజాత జి ఎం ఎస్ కె రజిని అంగన్వాడి టీచర్ వెంకట శివ జ్యోతి కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వైద్యాధికారి సాంబశివారెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దోమల నివారణపై వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిహెచ్ఓ సాంబశివారెడ్డి ప్రజలను కోరారు. బ్రహ్మంగారిమఠం పిహెచ్‌సిలో మంగళవారం మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ రాబోవు వర్షాకాలంలో దోమల బెడద ఉన్నందున గ్రామంలోని ప్రజలు దోమతెరలు వాడాలన్నారు. మలేరియా, డెంగు తదితర వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు. అలాగే సిబ్బందికి కూడా రాబోవు రోజుల్లో తీసుకోవలసిన చర్యల గురించి తగు సూచనలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ నరసింహారెడ్డి, హెల్త్ ఆశ సూపర్వైజర్ రవణమ్మ, హెల్త్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఎంఎల్ హెచ్‌పిలు, ఆశా వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి బాధితులకు వరం: ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి

సింగారెడ్డిపల్లి గ్రామ పంచాయితీ కంబాల కుంట గ్రామానికి చెందిన నాగస్వరం పార్దు నరసింహ (చిన్నబాబు)కు 45,300 రూపాయలు చెక్ లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య పరంగా ఆర్థికంగా చితికిపోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అర్హులైన వారికి అందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ నేను ఎందుకు భారమయ్యాను

మొదటి పేజీ తరువాయి

గుర్తించి తగిన ఆధారాలతో రావాలి. ఈ ప్రకటన ప్రచురించిన తేది నాటి నుండి 30 రోజులలోపు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ, సాధికారత అధికారి వారి కార్యాలయం, రాయచోటి అన్నమయ్య జిల్లా వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది లేనిచో ఈ బాబుని అనాధగా ప్రకటించి, ప్రభుత్వ షరతులు, నియమాల ప్రకారం మరొకరికి దత్తత ఇవ్వబడుతుంది.

హామీలకు జగన్ సర్కార్ ఎగనామం పెట్టింది: మంత్రి

మొదటి పేజీ తరువాయి

బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమం, అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబు అసలైన వెన్నుపోటు దారుడు జగన్‌రెడ్డి వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగ అన్నట్టుగా ఉంది జగన్ మూతా దుష్ప్రచారాలు తిప్పి కొట్టి అభివృద్ధి సంక్షేమాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

ఆరోగ్య ప్రదాయని.. నేరేడు పండ్లు

మొదటి పేజీ తరువాయి

అల్లనేరేడు పండ్లలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. అల్లనేరేడు పండ్లలో పొటాషియం, మెంజిషియం, విటమిన్ సి ఉంటాయి. ఇవి గుండె జబ్బులను నివారించడంలో సహాయపడతాయి. అల్లనేరేడు పండ్లలో ఫైబర్ పుష్కలం గా ఉంటుంది. ఇది జీర్ణశయాశయ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. అల్ల నేరేడు పండ్లలో సైనైడిన్ వంటి సమ్మేళనాలు కొలన్ క్యాన్సర్లు నిరోధించే శక్తిని కలిగి ఉంటాయి. అల్లనేరేడు పండ్లలో

ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపు నిండినట్లు అనిపించి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అల్లనేరేడు పండ్లలో యాంటీఆక్సిడెంట్లు కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. అల్లనేరేడు పండ్లు చిగుళ్ల వ్యాధులను నివారిస్తాయి. వెన్నునొప్పి, నడుం నొప్పి, మోకాళ్ల నొప్పులను తగ్గిస్తాయి. అల్ల నేరేడు పండ్ల రసం జిగట విరేచనాలతో బాధపడే వారికి ఉపశమనం కలిగిస్తుంది. అల్లనేరేడు పండ్లను మీరు నేరుగా తినవచ్చు. అల్లనేరేడు పండ్ల రసం, జ్యూస్, లేదా జావగా కూడా ఉపయోగించవచ్చు.

నేషనల్ హైవే పనులపై ఆరా

- భూములు కోల్పోయిన రైతులతో చర్చలు
- ఆర్డీఓ చంద్రమోహన్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: నేషనల్ హైవే రోడ్డుకు భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని జరుగుతున్న నేషనల్ హైవే పనులను పరిశీలన చేసి భూములు కోల్పోయిన రైతులతో బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ నేషనల్ హైవే మేనేజర్ అజయ్‌తో కలిసి భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే న్యాయం జరిగే విధంగా చూడాలని వారికి సూచించారు. రైతులు తమ సమస్యలు వారి దృష్టికి తేవడం జరుగుతుందని భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. మల్లేపల్లి పంచాయతీలో ముడమాల పంచాయతీలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామని వారికి నేషనల్ హైవే మేనేజర్ ఆర్డీఓ సమక్షంలో రైతులకు తెలిపారు. అనంతరం జరుగుతున్న పనులపై ఆర్డీవో ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ షాపుల వద్ద సరుకులు పంపిణీ పై మండలంలో 16 రేషన్ షాపుల్లో డీలర్లు పనితీరు ఇంచార్జ్ తహశీల్దార్లు రాజనర్సింహ నరేంద్ర, డిప్యూటీ తహశీల్దార్, జాన్సన్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి డీలర్ సమయపాలనను పాటించి ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి ఎనిమిది వరకు పంపిణీ చేయాలన్నారు. డీలర్ వికలాంగులు 65 సంవత్సరాలు పైగా ఉన్న వృద్ధులను గుర్తించి వారి ఇంటి దగ్గరికి రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను పాటించకపోయినా వాటిని వ్యతిరేకించిన వారిపై చర్యలు ఉంటాయని ప్రతి డీలర్ సమయపాలన తప్పనిసరి పాటించాలని రేషన్ పంపిణీలో జాప్యం చేస్తే వారిపై చర్యలు ఉంటాయన్నారు. తూకాలు పేద ప్రజలకు అన్యాయం చేస్తే సహించమని ఎంతటి వారిపై నైనా చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. రేషన్ షాపులు పరిధిలో ఉన్న విఆర్వోలు, వీఆర్ఏలు పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లెపల్లె సర్పంచ్ భర్త తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చిలమల నారాయణ యాదవ్, ముడమాల పోలిరెడ్డి, రెవిన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే తప్పుడు కథనాలు ప్రచారాలు

మున్సిపల్ చైర్ పర్సన్ మనుజ కిరణ్

విశాలాంధ్ర-మదనపల్లె: కొంతమంది తమ పార్టీపై రాజకీయ లబ్ధి కోసమే తప్పుడు ప్రచారం మరియు కొన్ని పత్రికలు తప్పుడు కథనాలను ప్రచురిస్తోందని మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ మనుజ కిరణ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె చాంబర్ నందు వైకాపా కౌన్సిలర్లతో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం జరిగిన మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశానికి 17వ వార్డు కౌన్సిలర్ ముభాషిర హాజరు కాలేదని, అయితే ఆమె స్థానంలో ఎవరో ఒక ధరించి వచ్చారని కొన్ని పత్రికలు తప్పుడు కథనాలు ప్రచురించాయని, ఇందుకు కొంతమంది తప్పుడు ప్రచారాలు చేశారని అయితే అవి పూర్తి విరుద్ధమని తెలిపారు. అవార్డు కౌన్సిలర్ ఆమె ముస్లిం మహిళ కావడంతో ధరించి కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారని కావాలంటే సీసీ పుటేజీలను పరిశీలించుకోవచ్చునని అన్నారు. అనంతరం మాజీ ఏపీ ఎంబీసీ చైర్పర్సన్ షమీం అస్లాం మాట్లాడుతూ కేవలం తనపై కక్షతోనే తన కోడలైన ముబిసిరాను సమావేశానికి హాజరు కాలేదని తప్పుడు ప్రచారం చేసి తప్పుడు కథనాలను ప్రచురించే విధంగా చేయడం జరిగిందని ఇది కేవలం వైకాపా పార్టీ పైన తన పైన బురదజల్లడం కోసమే ఇలా చేశారని ఇది సరైనది కాదని అన్నారు. ఈ విధమైన పద్ధతులను మార్చుకొని బురద గలడం మానుకోవాలని అన్నారు. అనంతరం వైకాపా కౌన్సిలర్లు మాట్లాడారు. ఈ సమావేశంలో వైకాపా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కోర్టు కేసులున్నా భూమికి విద్యుత్ కనెక్షన్

ఫిర్యాదు చేసినా పట్టించుకోని ట్రాన్స్కో అధికారులు

విశాలాంధ్ర-మదనపల్లె: తన భూమిని అక్రమంగా కొన్నవారికి విద్యుత్ అధికారులు కరెంటు కనెక్షన్ ఇచ్చి తమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, కోర్టు నోటీసులను సైతం ఖాతరు చేయడం లేదని ఓ బాధితుడు వాపోయాడు. నిమ్మనపల్లె మండలం, అగ్రహారం పంచాయతీ, రెడ్డివారిపల్లి చెందిన బాధితుడు శ్రీనివాసులు రెడ్డి మంగళవారం మదనపల్లె ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశం నిర్వహించి తన గోడును వెళ్ళబోసుకుని న్యాయం చేయాలని అభ్యర్థించాడు. బాధిత శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ 1964 నుంచి మాకు పూర్వీకుల నుంచి సంక్రమించిన మూడు ఎకరాల భూమి ఉందన్నారు. ఉద్యోగ రీత్యా తాను బెంగళూరు లో ఉన్న సమయంలో తమ భూమిని కొంతమంది కబ్జా చేసి దానికి తప్పుడు రికార్డులు సృష్టించి ఇతరులకు విక్రయించారని తెలిపారు. విషయం తెలుసుకున్న తాను రికార్డులతో సహ కోర్టులో కేసు వేయడంతో సదరు భూమిలో ఎలాంటి పనులు చేయొద్దని కోర్టు నోటీసులు జారీ చేసిందన్నారు. అయితే తమ భూమిని అక్రమంగా కొన్నవారు అందులో బోరు వేసుకొని, విద్యుత్ కనెక్షన్ కు దరఖాస్తు చేసుకున్న విషయం తెలుసుకొని ట్రాన్స్ కో అధికారులను కలిసి అభ్యంతరం తెలిపానన్నారు. సదరు తహసిల్దార్, ట్రాన్స్ కో ఏఈ కి కోర్టు నోటీసులు చూపించి ఇది తమ భూమి అని, ఇందులో ఎలాంటి అనుమతులు ఇవ్వద్దని చెప్పినప్పటికీ రాజకీయ ఒత్తిలకు ఉన్న కారణంగా తాము బోరు కు, విద్యుత్ కనెక్షన్ కు అనుమతి ఇచ్చినట్లు వారు తెలిపారు. అధికారులు తమకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.

వెన్నుపోటు దినం కాదు.. "గొడ్డలి పోటు దినం"

టీడీపీ మండల నాయకుడు శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర - వీరబల్లి : వెన్నుపోటు దినం కాకుండా గొడ్డలి పోటు దినం అని పెట్టి ఉంటే బాగుండేదని వీరబల్లి మండల టిడిపి నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి వైసీపీ నాయకులకు సూటిగా ప్రశ్నించారు. వీరబల్లి మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ ని అడ్డం పెట్టుకుని వేలాది కోట్లు దోచుకుని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసిపి ని స్థాపించిన ఘనత జగన్‌కు దక్కిందన్నారు. శివకుమార్ స్థాపించిన వైసీపీ పార్టీని కబ్జా చేసి శివకుమార్ కు వెన్నుపోటు పొడిచాడన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలివేటుతో నరికి చంపిన వారిని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడనీ ఆరోపించారు. ఐదేళ్ల పాలనలో 85% హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడన్నారు. మద్యపాన నిషేధం పై మాట తప్పి మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికి, వారి మరణాలకు కారణమై వెన్నుపోటు పొడిచాడన్నారు. ఇలా ఎన్నో పోట్లు పొడిచిన వ్యక్తి నేడు కూటమి ప్రభుత్వం పై ఆరోపణ చేయడం హాస్యాస్పదం అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఒకపక్క సంక్షేమం, మరో పక్క అభివృద్ధి పరుగులు పెడుతుందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి అతి గతి లేకుండా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారాధ్యంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం పై వైసీపీ నేతలు విషం చిమ్మడం తగదన్నారు. వైసీపీ నేతలు ఇలాంటి విషపూరితమైన కార్యక్రమాలు చేపట్టి గగ్గోలు పెట్టుకున్నా రాష్ట్ర ప్రజలు వైసిపి నేతలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రానున్న రోజులలో కూడా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాతృ మరణాలపై సమీక్ష

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు

విశాలాంధ్ర-కడప : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ కే.నాగరాజు డి.ఎం.హెచ్.ఓ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సురభి మరియు చింతకొమ్మదిన్నే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లకు సంబంధించిన మాతృ మరణములపై సమీక్ష నిర్వహించారు. మాతృ మరణములకు గల కారణములు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఉన్నత ఆసుపత్రి స్పెషలిస్ట్ వైద్యులతో చర్చించారు. ప్రైవేట్ ఆస్పత్రులు మరియు సర్వజన ఆసుపత్రికి సంబంధించిన వైద్యులతో వారు అందించిన సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సిబ్బందితో ప్రమాదకర గర్భవతుల గుర్తించి తరచుగా ఫాలోఅప్ చేయవలెనని మరియు జనన ప్రణాళిక గురించి తెలియజేయవలెనని చెప్పారు.మాతృ మరణాలు జరగకుండా సకాలంలో వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించినట్లయితే మాతృ మరణాల శాతం తగ్గించ వచ్చునని చెప్పారు. ఈ సమావేశంలో డిఐఓ ఉమామహేశ్వర్ కుమార్ , జిజిహెచ్ నుండి డాక్టర్. నీలిమ స్త్రీ వ్యాధి నిపుణులు మాట్లాడుతూ గర్భవతికి ఐరన్ మాత్రలు, పండ్లు, ఆకుకూరలు, బెల్లం తో చేసిన చిక్కిస్ తినాలని, ఫ్యామిలీ ప్లానింగ్ పద్ధతులు పాటించాలని కోరారు. డాక్టర్ ఫరూక్ బాషా అనస్తీసియ, డాక్టర్ వెంకట శ్రీనివాసులు, డాక్టర్ ఉజ్వల జనరల్ మెడిసిన్ జిజిహెచ్, అరుణ కుమారి డిపిహెచ్ ఎన్ ఓ, ఆరోగ్య సిబ్బంది, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు మరియు మాతృ మరణమునకు సంబంధించిన వారి బంధువులు హాజరయ్యారు.

4.న జరిగే క్యాబినెట్ సమావేశంలో

విఆర్ఎల సమస్యలకు ఆమోదం తెలపాలి

విశాలాంధ్ర -అట్లూరు: ఈనెల 4వ తేదీన రాష్ట్ర సచివాలయం నందు జరిగే మంత్రివర్గ సమావేశం నందు వీఆర్ఏల సమస్యలపై చర్చించి పరిష్కార మార్గం చెబుతూ ఆమోదం తెలపాలని ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం ఆ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో చిరు ఉద్యోగులుగా గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఏ) సుమారు 20 వేలు మంది పనిచేస్తూ ఉన్నారు. ఈ రెవెన్యూ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి నేటి వరకు కూడా రెవెన్యూ కార్యాలయాలను నమ్ముకుని జీవిస్తున్నామని 4.వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి పే - స్కేల్. అమలు చేస్తారనే విఆర్ఏ ల చిరకాల స్వప్నం నిజం అయ్యేటట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తారని ఆశతో వేలాదిమంది వీఆర్ఏ లు కుటుంబ సభ్యులు తో సహఎదురుచూస్తున్న విషయం ప్రభుత్వ పెద్దలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.వీఆర్ఏలు ఎక్కువ శాతం.ఎస్సీ.ఎస్టీ. బిసి.ముస్లిం.మైనార్టీ.వర్గాలకు చెందినవారు.వీరు కటిక పేదరికంతో. దారిద్రంతో. ఇంటిల్లపాది అర్ధాకలి తో అలమటిస్తున్నారు. ఈసడింప ులతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు.కావున ఇప్పటికైనా ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలపై సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. మిగతా సమస్యలపై కూడ క్యాబినెట్ సమావేశం లో చర్చించి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ లో తీసుకున్న మినిట్స్ ఆధారంగా సి.సి.ఎల్.ఎ. సిఫారసులు అమలు చేస్తూ విఆర్ఏ లను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

పదిమంది పేకాట రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర - పీలేరు : కె.వి పల్లి మండలం, నూతన కాలువ పంచాయతీ, నూతన కాలువ మామిడి తోట వద్ద పేకాట ఆడుతున్న 10 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 42140 రూపాయల, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామని కె.వి పల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి.చిన్న రెడ్డప్ప తెలిపారు.

సహకార కేంద్ర బ్యాంకులో వినియోగ దారుల సమావేశం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి సహకార కేంద్ర బ్యాంకు నందు ఈ దినం వినియోగదారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంకు విశ్రాంత బ్యాంకు మేనేజర్ గొల్లపూడి తిరుపతి రావు అధ్యక్షతన జరిగింది. ప్రస్తుతం బ్యాంకులో గల వివిధ రకాల డిపాజిట్లు వాటి పైన వడ్డీ లను గురించి మరియు డిపాజిట్ల భద్రత మరియు భీమాలగురించి బ్యాంకు ఇస్తున్న వివిధరకాల అప్పులగురించి గొల్లపూడి తిరుపతి రావు వివిరించారు. తర్వాత వినియోగదా రులకు బ్యాంకునుంచిగాని సిబ్బంది నుంచిగాని ఏవిధమైన సమస్యలు ఉన్నాయా అని కూడా అడిగి తెలుసుకొన్నారు. బ్యాంకునందు డిజిటల్ సౌకర్యం గురించి విశదీక రించారు. సీనియర్ సిటిజెన్స్ కు ప్రత్యేకంగా డిపాజిట్ల పైన అదనంగా 0-50%వడ్డీ ఇచ్చుసౌకర్యము కూడా కలదని తెలియ చేశారు .ఈ కార్యక్రమంలో విశ్రాంత మేనేజర్లు శివశంకర్, నాగరాజ్, బ్యాంకు మేనేజర్ సోమశేఖర్ రెడ్డి , శ్రీనివాసులు, వాణి ,పవిత్ర ,షర్మిల, జయంతి రమణ వినియోగదారుల తరపున సిద్దయ్య శెట్టి పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడమే

సీఎం సహాయ నిధి లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పీలేరు : రోడ్డు ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు, బంధువుల ప్రాణం నష్టం ప్రకృతి వైపరిత్యాలు వాటి వల్ల ప్రభావితమైన బాధిత కుటుంబాలకు సహాయం చేయడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగ పడుతుందని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పులు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని తెలిపారు.ప్రాణాంతక వ్యాధులు దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న మధ్య తరగతి, పేద కుటుంబాలకు సహాయాన్ని అందించి ఆదుకుంటుందని వైద్య చికిత్స కోసం కొంతమేరకు ఆర్థిక సాయం అందిస్తుందని సూచించారు.నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలల్లో లక్షల ఖర్చు చేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఇబ్బందుల్లో ఉన్న ప్రజల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయ సహకారాలు అందించడానికి తను అందరికి అందుబాటులో ఉంటానన్నారు. పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 28 మందికి గాను 30 లక్షల 80వేల 5 వందల అరవై ఏడు రూపాయలు చెక్కుల రూపంలో లబ్ధిదారుల బంధువులకు అందజేశారు.

పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర-కొండాపురం: ఈ నెల 7వ తేదీన బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కొండాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ, సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. పండుగను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం కొండాపురం పోలీస్ స్టేషన్ లో ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం లు ఎంతో పవిత్రంగా చేసుకొనే బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. త్యాగాలకు ప్రతీకగా ముస్లింలు ఈ పండుగను పెద్ద ఎత్తున జరుపుకోవడం ఆనవాయితీ. కావున ఎలాంటి సమస్యలు లేకుండా పండుగ జరుపుకోవాలని కోవాలని కోరారు.

లీలా కృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన అతికారి కృష్ణ

విశాలాంధ్ర-రాజంపేట: ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా తూర్పుగోదావరి జిల్లా మండపేట జనసేన పార్టీ ఇన్చార్జి వేగుళ్ల లీలా కృష్ణ సోమవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సమగ్ర జలవనరుల నిర్వహణ మరియు రైతు శిక్షణ కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ అన్నమయ్య జిల్లా సమన్వయకర్త అతికారి కృష్ణ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికిపాటి శివశంకర్, అన్నమయ్య జిల్లా జనసేన పార్టీ నాయకులు కె.ఎస్ నరసింహ, జోగినేని మణి, కోలా సోమశేఖర్, పోతుల సాయినాథ్, గడేకుల రమణ, పసుపులేటి గంగయ్య, గంగాధర్, హరిప్రసాద్, కుంట గోపీనాథ్, దూడల మణికుమార్, ముప్పిరి శెట్టి విజయ్, కోట జగన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన ప్రచారం ఎంతో అవసరం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు

విశాలాంధ్ర-కడప : రక్తదాన ప్రచారం ఎంతో అవసరమని డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె. నాగరాజు యువత 18 సంవత్సరాలు దాటిన తర్వాత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ నాగరాజు అన్నారు ఇండియన్ రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు రాయల్ రషీద్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా రూపొందిన రక్తదాన కరపత్రాలను మంగళవారము న వారి కార్యాలయం నందు జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు వారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా జనం కోసం క్రీడా సాంస్కృతిక విద్య అభివృద్ధి రాష్ట్ర అధ్యక్షులు లయన్ పఠాన్ ఖాదర్బాషా పాల్గొన్నారు ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీముల్లా తమవంతుగా సొంత ఖర్చులతో దాదాపు మూడు సంవత్సరాల నుండి రక్తదానం పై ప్రచారం చేయడం అభినందనీయమని ఆయన తెలిపినారు.

విందు కార్యక్రమంలో పాల్గొన్న ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల పరిధిలోని గున్నికుంట్ల గ్రామం ఎగువ రాచపల్లెకు చెందిన ఉపాధ్యాయుడు కొండూరు మురళిమోహన్ రాజు మంగళవారం నాగారపమ్మ తల్లి జాతర సందర్భంగా ఇచ్చిన విందు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. శ్రీ నాగారపమ్మ జాతర సందర్భంగా మురళి మోహన్ రాజు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొని వారు ఇచ్చిన అతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రసాద్ బాబుకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం శ్రీ నాగారపమ్మ తల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో రైతులు ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సాధికారత సమితి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు, టిడిపి నాయకులు మన్నేరు రామాంజనేయులు, లాయర్ సతీష్ రెడ్డి, వాటర్ కిషోర్, సాయిరాం రాజు, బడిశెట్టి రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నా బిడ్డకు నాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండలంలోని కస్తూరిరాజుగారి పల్లి పంచాయతీలోని చాగలగొట్టపల్లికు చెందిన దేరంగుల సౌజన్య గత ఆరు సంవత్సరాల క్రితం మట్టి గ్రామం బత్తినవాండ్లపల్లెకు చెందిన మడితాటి మహేశ్వర్ రెడ్డి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి ఆ పరిచయం ప్రేమగా మారి ఇద్దరు హైదరాబాదుకు వెళ్లి కొన్ని సంవత్సరాలుగా అక్కడే జీవనం కొనసాగిస్తూ 2023 లో పెళ్లి చేసుకున్నామని బాధితురాలు సౌజన్య తెలిపారు. అయితే మా ఇద్దరికీ ఓ బాబు కూడా హైదరాబాదులో ఉన్నప్పుడు జన్మించాడని హాస్పిటల్ లో తన తండ్రి మహేశ్వర్ రెడ్డి అని ఆధారాలు ఉన్నాయని అయితే గత రెండు సంవత్సరాలుగా తన భార్య కాదని డబ్బులు డిమాండ్ చేస్తున్నడని బాధితురాలు వాపోయింది. దీంతో తన భర్త తనకు కావాలంటూ వారం రోజుల క్రితం రాయచోటి ఎస్పీ కార్యాలయాలలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడును కలిసి న్యాయం కోరగా అక్కడ నుండి లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పంపించారని ఆమె తెలియజేశారు. లక్కిరెడ్డిపల్లె పోలీస్ అధికారులు నాకు న్యాయం చేసి నాకు భర్తగా నా బిడ్డకు తండ్రి మహేశ్వరుడిని స్వీకరించాలని ఆమె ఆవేదన చెందారు. ఈ విషయంపై లక్కిరెడ్డిపల్లె సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రబాబును వివరణ కోరగా విచారణ చేసి బాధితురాలికు సరైన న్యాయం చేస్తామని ఆయన తెలియజేశారు.

ఫలించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కృషి

జూన్ 15 నుంచి సంపర్ క్రాంతి ఎక్స్ ప్రెస్ నిలుపుదల

విశాలాంధ్ర -రాజంపేట : రాజంపేట పార్లమెంటు కేంద్రం పరిసర ప్రాంతాల ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ నిలుపుదల పై ఎస్ సి ఆర్ సిపిఆర్ఓ ఏ శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపర్కాంతి ఎక్స్ప్రెస్ ఫిబ్రవరి నెలలోనే నిలుపుదలపై రైల్వే శాఖ ఉత్తరులు జారీ చేసింది.కానీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల అమలు కాకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ లోని రైల్ నిలయం వద్ద ఎస్ సి ఆర్ సిపిఆర్ఓ ఏ శ్రీధర్ కలవడం జరిగిందన్నారు.సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ రాజంపేట నిలుపుదల మూడు నెలలు పైగా అమలు కాకపోవడంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఆయన సానుకూలంగా స్పందించి జూన్ 15 లోపు నిలుపుదల అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

వైసిపి జిమ్మిక్కు రాజకీయాలు మానుకోవాలి

విశాలాంధ్ర-సంబేపల్లె: తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి ఏడాది పూర్తి అవడంతో టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకుంటుంటే నిరసన పేరుతో వైసిపి జిమ్మిక్కు రాజకీయాలు చేయడం మానుకొని అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వానికి సహకరించాలని మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, జిల్లా మాజీ కన్వీనర్ సుబ్బరాజు యాదవ్, టిడిపి నాయకులు వేణుగోపాల్ నాయుడు, పొత్తూరి అశోక్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లెలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలన పూర్తిచేసుకుని ప్రజలందరికీ మేలు చేసే సందర్భంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు నిరసన రాజకీయాల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదేళ్ల పాలనలో కనీసం రహదారులపై ఉన్న గుంతలు గాని పూడ్చలేదని టిడిపి ప్రభుత్వం ఏడాదిలోనే గుంతలు పూడ్చి బాగు చేశారన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో జరగలేదని పనులను త్వరగా పూర్తిచేసి రైతులకు నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్, బీసీ నాయకులు శంకర సంబేపల్లి వైస్ సర్పంచ్ మొడెం హేమంత్ కుమార్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పిఎం వెంకటరమణ టిడిపి నాయకులు రాళ్లపల్లి లక్ష్మయ్య నాయుడు, పోలు సురేంద్ర నాయుడు, జిరాక్స్ రమణ తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినోత్సవానికి యాంకర్ శ్యామల

విశాలాంధ్ర-మదనపల్లె: -మదనపల్లెలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం (జూన్ 4) నిర్వహించే వెన్నుపోటు దినోత్సవానికి ముఖ్య అతిధిగా వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, యాంకర్ ఆరె.శ్యామల విచ్చేయనున్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయడం లేదంటూ కూటమి కి అధికారం కట్టబెట్టిన జూన్ 4 ను వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు దినంగా ప్రకటించారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ సమన్వయకర్తల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి సబ్ కలెక్టర్ కార్యాలయంలో హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వెన్నుపోటు దినం నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేశారు.మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, యాంకర్ ఆరె.శ్యామల మదనపల్లెకు విచ్చేయనున్నారు. మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో మదనపల్లె టౌన్ బేబి వెల్కం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం జరిగే నిరసన ర్యాలీలో శ్యామల పాల్గొంటారు. పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు.

అంజుమన్ కమిటీ ఎన్నికల్లో ద్వంద నీతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అంజుమన్ కమిటీ సభ్యుల ఎన్నికలో ద్వంద నీతిని ప్రదర్శించి ఎన్నిక జరిపారని ఇస్లాంపురం మసీదు కమిటీ సభ్యులు సీ.ఎస్ ఖాజా విమర్శించారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీ.ఎస్ ఖాజా మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రతి మసీదు నుండి ఇద్దరు సభ్యులను ఎంపిక చేసి అంజుమన్ కమిటీలో సభ్యులుగా చేర్చుకోవడం జరుగుతుందన్నారు. అయితే ఇస్లాంపురం మసీదు కమిటీకి గాని, పెద్ద మనుషులతో చర్చించకుండా అంజుమన్ కమిటీలో సభ్యులను చేర్చుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. అంజుమన్ కమిటీ సభ్యుల ఎంపిక పారదర్శకంగా లేదన్నారు. మసీదులో 5 పూటల నమాజు, హజ్, ఉమ్రా చేసిన వారిని ఎంపిక చేయాల్సి ఉందన్నారు. ఆలా కాకుండా మసీదుకు రానీ వారిని అంజుమన్ కమిటీలో ఎలా ఎంపిక చేసుకుంటారని అన్నారు. ఇస్లాంపురం మసీదుకు వచ్చి ఎన్నిక జరుపండని కోరినా వారి ఇష్టానుసారంగా పుస్తకంలో పేర్లు రాసుకొని ఎంపిక చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇదే అంజుమన్ కమిటీకి సర్ ప్రాజ్ గా ఉన్నవారు జీవిత కాలం సర్ ప్రాజ్ గానే ఉండాలన్నారు. కొంతమంది మనుషులుగా ఉంటూ వక్ఫ్ బోర్డు స్థలం 73 సెంట్లు ఎవరి ఆస్థి అని అమ్మి సొమ్ము చేసుకున్నారని విమర్శించారు. ఆనాడు ఈ విషయంపై స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు అయిందన్నారు. మరొక పెద్ద మనిషి ఎయిడెడ్ స్కూల్ స్థలం అమ్మి సొమ్ము చేసుకున్నారన్నారు. ఎవరయితే వక్ఫ్ బోర్డు ఆస్థులు అమ్ముకున్నారో వాటిని తిరిగి వక్ఫ్ బోర్డుకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సాధక్, గైబుసా, ఖధీర్, ఇర్షాద్, రంతూ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధి ప్రత్యేక కృషి : కలప రవి

విశాలాంధ్ర- పీలేరు: -పీలేరు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తను ప్రత్యేకంగా కృషి చేస్తానని పీలేరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలప రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలప రవిమార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైపూర్ మహేష్ ఉమ్మడి శాలువాతో సత్కరించారు.

8వ తరగతి విద్యార్థినులకు ఉచిత విద్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రతిభావంతులైన పేద విద్యార్థినులు ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి ముగించుకుని ఎనిమిదవ తరగతి లో ప్రవేశించే వారికి ఉచిత విద్యను అందిస్తున్నట్టు కడప రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి తెలియజేశారు. మంగళవారం కడప స్థానిక రెడ్డి సేవా సమితి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రెడ్డి సేవా సమితి కార్యవర్గం ఆలోచనల మేరకు ప్రతిభావంతులైన విద్యార్థినులకు రెడ్డి సేవా సమితి హాస్టల్ లో వసతి కల్పించి, పాఠశాలలో చేర్పించి వారిపై చదువులకు సహకారం అందించవలన్న సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని, అర్హత కలిగిన రెడ్డి సామాజిక పేద విద్యార్థినులు ఎనిమిదవ తరగతిలో ప్రవేశం కొరకు 2025 జూన్ 15వ తేదీ లోపల కడప నగరం రాజీవ్ మార్గ్ రెడ్డి సేవా సమితి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవలసిందిగా ఆయన కోరారు. వాటిని పరిశీలించి ఏడవ తరగతి సిలబస్ ప్రకారం వారికి పరీక్షలు నిర్వహించి, అందులో వారి ప్రతిభతో పాటు నడవడికను కూడా పరిశీలించి ఎంపిక చేసి వారి చదువులు పూర్తయ్యే వరకు రెడ్డి సేవా సమితి బాధ్యతలు తీసుకుంటుందని, ఇలా ప్రతి సంవత్సరం నలుగురు పేద విద్యార్థినులను ఎంపిక చేసి వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తామని, పూర్తి వివరాలకు 9440523484, 9440651284, 9989465956 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్య క్రమంలో రెడ్డి సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కుప్పిరెడ్డి నాగిరెడ్డి, వైయస్సార్ కడప జిల్లా రెడ్డి జనసంఘ అధ్యక్షులు మద్దిక సుబ్బిరెడ్డి, రెడ్డి సేవా సమితి కార్యవర్గ సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి.. పేదలకు వరం

- రూ.4.52లక్షల విలువైన చెక్కులు పంపిణీ
- బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం
- ఎన్డీఏ మండల పర్యవేక్షకులు తప్పెట్ల మధు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: తీవ్ర అనారోగ్యం.. రోడ్డు ప్రమాద సమయాల్లో బాధితులు ఆసుపత్రుల ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బాంధవిగా నిలుస్తోందని ఎన్డీఏ కూటమి మండల పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కూటమి కార్యాలయంలో పట్టణ, మండల తెదేపా బాధ్యులు ఎస్.సంజీవరెడ్డి, మాలేపాడు మోహన్‌రెడ్డితోకలిసి మంగళవారం మధు సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.4.52 లక్షల విలువైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఓ వైపు ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా అవకాశం కల్పిస్తుండగా మరో వైపు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కూడా వైద్యం పొందిన వారికి ఆర్థికసాయం అందించడం జరుగుతోందని గుర్తుచేశారు. ప్రజలను అన్నివిధాలా ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధుల మంజూరుకు చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తెదేపా నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డికి లబ్దిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ శ్రేణులు పాల్గొన్నారు.

వెన్నుపోటు నిరసనకు తరలిరండి

- మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చి న హామీలను నెరవేర్చనందుకు నిరసనగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపుతో వైసీపీ ఆధ్వర్యంలో బుధ వారం వెన్నుపోటు దినం పేరిట నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, వైఎస్ కుటుంబ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నుండి నాలుగు రోడ్ల కూడమి మీదుగా మండల రెవెన్యూ కార్యా లయం వరకు చేపట్టిన ర్యాలీలోపాల్గొని విజయవంతం చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు.

నీటికుంటలో పడి ఎద్దుల మృతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల: వీరపునాయుని పల్లె మండల పరిధిలోని ఎలంకూరు పల్లె గ్రామానికి చెందిన రైతు సాంబశివారెడ్డి ఎద్దులు ప్రమాదవశాత్తు నీటికుంటలోపడి మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎద్దుల బండితో సహా కుంటలోని బురదలో కూరుకుపోవడంతో వృషభ రాజములు ఊపిరాడక మరణించడం జరిగింది. దీంతో వాటి యజమాని సాంబశివారెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. సుమారు రూ.2లక్షలు విలువ చేసే ఎద్దులు ఉన్నపలంగా మృతి చెందడంతో తనకు ఉపాధి పోయిందని బోరున విలపించాడు.

పెండింగ్‌లో ఉన్న లెప్రసి అలవెన్స్ తక్షణం విడుదల చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాకార్యకర్తలకు ప్రకటించిన హామీలకు జిఓలు ఇవ్వాలి
- ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి సుభాషిని డిమాండ్

విశాలాంధ్ర-చెన్నూరు: పెండింగ్‌లో ఉన్న లెప్రసీ అలవెన్స్‌లను తక్షణం విడుదల చేసి ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవోల రూపంలో ప్రకటించాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుభాషిని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు స్థానిక చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ చెన్నారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఆశా కార్యకర్తలకు గత 4 సంవత్సరముల నుండి ఇవ్వవలసిన లెప్రసి అలవెన్సులను ప్రభుత్వం వారు ఇచ్చినప్పటికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆశా కార్యకర్తలకు లెప్రసి అలవెన్స్ ఇవ్వకుండా ప్రభుత్వం నుండి వచ్చిన మొత్తంను ప్రభుత్వమునకు తిరిగి పంపించామని తెలియజేసి వున్నారు. ఆశా కార్యకర్తలు కష్టపడి పనిచేసినప్పటికి ఇవ్వవలసిన లెప్రసీ అలవెన్స్ ఇవ్వకపోవడం చాలా బాధాకరం. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశాల రిటైర్మెంట్ వయసు 62 సం.లకు పెంపు, గ్రాడ్యుటీ 1,50000లు, మెటర్నటీ శెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి 3 నెలలు గడుస్తున్నా ఇంతవరకు జిఓలు జారీ చేయలేదు. తక్షణం పెండింగ్‌లో వున్న లెప్రసి అలవెన్సులు ప్రభుత్వం ప్రకటించిన వాటికి జిఓలు జారీ చేయాలని, ఈ క్రింది డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నాం. పెండింగ్‌లో వున్న లెప్రసి అలవెన్సులు తక్షణం ఇవ్వాలి. రిటైర్మెంట్ వయసు 62 సం.లకు పెంపు, గ్రాడ్యుటీ 1,50,000, మెటర్నటీ శెలవులకు జిఓలు జారీ చేయాలి. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పంద జిఓలను వెంటనే ఇవ్వాలి. జిఓలు విడుదల చేసేవరకు ఆశాల రిటైర్మెంట్లు ఆపాలి. వేతనాలు పెంచాలి, సాధారణ శెలవులు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు అయ్యావారమ్మ, అనసూయ, ఉమాదేవి, ముకుందా, ఓబులమ్మ, చిన్న అనసూయ, సుమలత, రాజేశ్వరి, షబానా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కలమల్లలో అభివృద్ధి పనులకు రూ.2.9కోట్లు

- ఎమ్మెల్యే 'ఆది' చొరవతో మౌలిక సదుపాయాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మండలంలోని కలమల్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ.2.9 కోట్ల సీఎస్ఆర్ నిధులతో పలు రకాల అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఈ పనులకు సంబంధించి గ్రామ పంచాయతీ ఆమోదం కూడా లభించింది. ఇందులో భాగంగా పంచాయతీ పరిధిలోని కృష్ణానగర్‌లో ఒక చోట, బొమ్మేపల్లి ఆర్అండ్ఆర్ కాలనీలో మరో చోట నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే కృష్ణానగర్‌తో పాటు పాత కలమల్లలో సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు నిర్మించనున్నారు. స్థానికుల వినతి మేరకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆది నారాయణరెడ్డి, నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి జిల్లా అధికారులతో చర్చించి సీఎస్ఆర్ నిధుల మంజూరుకు కృషి చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కూటమి సీనియర్ నాయకులు డి.సుబ్బరామయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి చొరవతో అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. చేపట్టే పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు.

ఘనంగా వేళాంగణిమాత ఉత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని పరిధిలోని పలుగురోళ్లపల్లె గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వేళాంగణి మాత ఉత్సవం ఘనంగా ప్రారంభ మయ్యాయి. అందులో భాగంగానే ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రత్యేక దివ్య బలి పూజలు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు మూడు గంటలకు గ్రామో ఉత్సవము రాత్రికి సినీ ఆర్కెస్ట్రా, సోమవారం ఉదయం తెల్లవారుజాము నుండి ప్రత్యేక ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమాలతో పాటు వృషభరాజాముల బండలాగుడు పోటీలను కార్యక్రమాన్ని చేపట్టారు.